

## అభివృద్ధి పనుల్లో
# నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ మంగళవారం । 26 నవంబర్ 2024 । ■ 11 పేజీలు


- పల్లెల్లో మొదలైన పంచాయతీ కోలాహలం
- పల్లెలకు మళ్లీ ఎన్నికల కళ..
- పంచాయతీ ఎన్నికలకు లోకల్ లీడర్లు రెడీ
- కులగణన ముగియగానే నోటిఫికేషన్..
- ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు..
- ఆశావహులను కలవర పెడుతున్న రిజర్వేషన్లు
- మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో ఉత్కంఠ
- మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు
- స్థానిక పోరుపై యువత గురి

## పల్లెల్లో మొదలైన..
# పంచాయతీ సందడి






■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 473 గ్రామపంచాయతీలు, 3850 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసి, ఎంపీపీలు 158, మంచిర్యాల జిల్లాలో 318 గ్రామ పంచాయతీలు, 2740 వార్డులు, 16 జడ్పీటీసీలు 130 ఎంపిటిసి స్థానాలకు, అదేవిధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 340 గ్రామపంచాయ తీలు ఉండగా, 2880 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసిలు, 123 ఎంపీటీసీ స్థానాలకు, నిర్మల్ జిల్లాలో 403 గ్రామపం చాయతీలు, 3343 వాడు స్థానాలు, 18 జెడ్పిటిసిలు, 156 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది.** ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్రాంతి పండుగకు కొత్త సర్పంచులు వస్తారని ప్రకటించడం, అదే క్రమంలో ఇటీవల వేములవాడలో విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల్లో తమ కార్యకర్తలు సత్తా చాటుతారని, ప్రకటించడం వంటి పరిణామాలతో జిల్లాలోని ఆశావహుల్లో ఉత్సాహం నింపింది. గ్రామాల్లో రిజర్వేషన్ల ప్రక్రియపై ఉత్కంఠ నెలకొన్నా పెద్దలను పలకరిస్తూ ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీసీ కమిషన్ అభిప్రాయాలు సేకరించడం, సమగ్ర కుటుంబ సర్వేలో కులగణన చేస్తుండడంతో ఎన్నికల పక్రియ ముందుకువస్తుందని భావిస్తున్నారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా పోటీల్లో ఉండేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

8 లో



## మృత్యువుతో పోరాడి
# ఓడిన విద్యార్థిని శైలజ

- వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి
- 20 రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందిన శైలజ..
- శైలజ మృతితో దాబా గ్రామంలో విషాదఛాయలు..
- 27న జిల్లాలో విద్యాసంస్థల బంద్‌కు పిలుపు



**కొమురం భీం జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గుర్రై గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది..** అక్టోబర్ 29న వాంకిడి ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు.. ముగ్గురి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో ఇద్దరు కోలుకోగా శైలజ పరిస్థితి విచమించడంతో వెంటి లెటర్‌పై ఉంచి 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడింది.. బంగారు భవిష్యత్తు కోసం ఆశ్రమంలో చేరిన విద్యార్థి అర్ధాంతరంగా తనువు చాలింది.

# నెత్తురోడిన రహదారులు..

- వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి
- జైనథ్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు
- ఆసిఫాబాద్ ట్రాక్టర్ ఢీకొని మరొకరు
- రెండు కుటుంబాల్లో విషాదఛాయలు



**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో సోమవారం రహదారులు నెత్తురోడాయి. వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు.** ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని పట్టణంలోని ఖానాపూర్ కాలనీకి చెందిన షేక్ అలీ(60), షేక్ రేహాన్(13) అక్కడికక్కడే దుర్మరణం చెందగా, ఆసిఫాబాద్ మండల కేంద్రానికి రెహన్ (19)ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు.

# గోయగాంలో పులి సంచారం

వాంకిడి మండలంలోని సరిహద్దు గ్రామమైన గోయగాం అటవీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం పులి సంచరి స్తూ కనిపించింది. దీంతో అటుగా వెళ్తున్న కొందరు యువకులు సెల్‌ఫోన్‌ల్లో వీడియోలు తీసి.. స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ట్రాకింగ్ చేస్తున్నట్లు సమాచారం.



## పెన్షన్ ఇప్పిస్తానని
# బురిడీ కొట్టించి

- మాస్క్ వేసుకొని తాతా అంటూ...
- డబ్బులు తీసుకొని పరారైన నిందితుడు
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు
- సీసీ కెమెరాల ద్వారా నిందితుడిని గుర్తించే పనిలో నిమజ్ఞమైన పోలీసులు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

**సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో కలిసి ఆమె తనఖీ చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను కల్పించాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తిచేసి, ధాన్యానికి సంబంధించిన రసీదుని ఇవ్వాలన్నారు. కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి పలు కీలక సూచనలు చేశారు. అన్ని రకాల రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలన్నారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే రైతుల నుంచి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు గాను వారి ఆధార్, బ్యాంక్ పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకోవాలన్నారు. సకాలంలో రైతులకు బిల్లుల చెల్లింపులు జరగాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలో మేరకు మాత్రమే ధాన్యం తూకం వేయాలన్నారు. అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్యాడి క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరచడం ద్వారా తరుగు రూపంలో నష్టం రాదని కలెక్టర్ రైతులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఏవైనా సందేహాలు, ఫిర్యాదులు ఉన్నట్లయితే సహాయ కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునన్నారు. ధాన్యపు లారీలను వెంట వెంటనే గోదాములకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, డిసిఓ రాజమల్లు, తహసిల్దార్ సంతోష్, ఎంపిడిఓ గజానంద్, అధికారులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ఢీకొని... ఇద్దరి దుర్మరణం



**జైనాథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లో విషాదం చోటుచేసుకుంది. మండల కేంద్రం సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జైనథ్ మండల కేంద్రం లోని హనుమాన్ దేవాలయం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఉట్నూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు వెళ్తున్న క్రమంలో బస్సు బైక్‌ను ఢీ కొట్టగా, ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతి చెందిన వారు ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ కాలనీ కి చెందిన షేక్ అలీ(60),షేక్ రేహాన్ (13) అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అయితే వారు జైనథ్ మండల కేంద్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం జాతరకి వెళ్లి తమ ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తామని వెల్లడించారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు.



## రైతుల సంక్షేమం కోసం సన్న రకం వరికి బోనస్



**వేమనపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం కొనుగోలు చేసే సన్న రకం వరికి మద్దతు ధర రూ.500 బోనస్ చెల్లిస్తామని మాజీ జెడ్పీటీసీ రుద్రపట్ల సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లెడ, సూరారం, నాగారం, కొత్తపల్లి, మంగనపల్లి గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ కుబిడే వెంకటేశం, సీఈఓ మచ్చ మధుకర్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం ఏ గ్రేడ్ వడ్లకు 2320 మద్దతు ధర, అలాగే రూ.500 బోనస్, ఇతర వడ్లకు 2300 రూపాయలు మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాబీర్ అలీ, మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం గణపతి, మాజీ సర్పంచులు కొరకొప్పుల మధుకర్ గౌడ్, గాలి మధు, నికాడి భగవంతు కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, మధుసూదన్, చీర్ల దామోదర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అయిల్ల శ్రీనివాస్ రెడ్డి, అన్నారపు శంకర్, దాసు, వరి కొనుగోలు కేంద్రం నిర్వాహకులు సమ్మిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపైన అవగాహనా సదస్సు




**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణ లో అసిఫాబాద్ డివిజన్ పరిధిలో జనకాపూర్ గౌట్ జూనియర్ కాలేజ్‌లో షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పని చేస్తున్నాయని, అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ ఫోన్ నంబర్ 8712670564కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో రాందాస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది, షీటీం సభ్యులు సునీత పాల్గొన్నారు.



## విద్యార్థులు శ్రద్ధ.. పట్టుదలతో చదవాలి

**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు దృఢచిత్తంతో క్రమశిక్షణతో కూడిన ప్రణాళిక బద్ధంగా పట్టుదలతో చదివితే విజయం వారి సొంతమవు తుందని, జీవితంలో వారు ఆశించిన ఉన్నత లక్ష్యాలను చేరుకోగలు గుతారని పోటీ పరీక్షల నిపుణులు గొడిసెల రమణ గౌడ్, అల్లం సాయి కృష్ణ లు పేర్కొన్నారు. మండలంలోని దన్నూరు. బి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం పదవ తరగతి బోర్డు పరీక్షలపై అలాగే పోటీ పరీక్షలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ప్రతి ఒక్కరూ కలలు కంటారని కానీ వాటిని చేరుకోవడంలో విఫలమవుతుంటారని అన్నారు. చదువు అనేది కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. పాజిటివ్ ఆటిట్యూడ్ తో అంకిత భావంతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని అన్నారు. ప్రతి విద్యార్థి తనలో ఉన్న నెగిటివ్ అంశాలను పక్కనపెట్టి పాజిటివ్ దృక్పథంతో ముందుకు వెళ్లాలని అప్పుడే జీవితంలో అనుకున్నది సాధించగలుగుతారని అన్నారు. పరీక్షలు అంటే భయం వీడాలని క్రమ శిక్షణ పట్టుదలతో చదివి సమాజంలో ఉత్తమమైన పౌరులుగా మారాలని తెలిపారు. అలాగే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ అమ్మానాన్నల ఉపాధ్యాయుల పేరు నిలబెట్టే విధంగా నడుచుకోవాలని సూచించారు. సమాజంలో చదువు మాత్రమే ఉన్నత హోదాలో నిలబెట్టగలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, షేక్ అలీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షన్ ఇప్పిస్తానని బురిడీ..!

**భైంసా, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)** పెన్షన్ ఇప్పిస్తానంటూ బురిడీ కొట్టించి, డబ్బులు కాజేసిన ఘటన సోమవారం ఉదయం భైంసా పట్టణంలో చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుబీర్ మండలం మాలేగం గ్రామానికి 60 ఏండ్ల గంగాధర్ భైంసా బస్టాండ్ పక్కన గల ఎస్బీఐ బ్యాంకు నుంచి 30,000 రూపాయలను విత్ డ్రా చేసి బయటకు వచ్చాడు. అప్పుడే ఓ గుర్తు తెలియని వ్యక్తి నెలకు రూ. 28,000 పెన్షన్ ఇప్పిస్తా తాత అంటూ..! పలకరించి, బస్టాండ్ ముందర గల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అక్కడే రూ. 19,000 లను తీసుకొని, సంబంధిత పత్రం పై సార్ వద్ద నుండి సంతకం తీసుకొస్తానంటూ అక్కడి నుంచి జంప్ అయ్యాడు. తాను వచ్చే వరకు అక్కడే ఉండమని వెళ్ళిపోయాడు. అతను ఎంతకీ రాకపోవడంతో బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వగా ప్రస్తుతం పోలీసులు సీసీ కెమెరాలు ద్వారా నిందితుడిని గుర్తించే పనిలో పడ్డారు. నిందితుడు మాస్క్ వేసుకొని ఈ మొత్తం తతంగం నడిపినట్లు తెలిసింది.



## అర్జీలు స్వీకరించిన ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ప్రజావాణిలో వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కరం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని శిక్షణ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, వైద్యం, పంచాయతీ, పెన్షన్, ఉపాధి, పరిశ్రమల శాఖలకు సంబంధించి 63 దరఖాస్తులు వచ్చాయి. అధికారులు దరాఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ మాలవీయ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ సాయన్న, జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అటవీ క్షేత్రాన్ని పరిశీలించిన లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి

**జన్నారం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్య అటవీ క్షేత్రాన్ని లక్షట్ పేట కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ ఆసదుల్లా షరీఫ్ పరిశీలించారు. సోమవారం ఆయన జన్నారం మండలంలోని అడవిలో ఉన్న గోందుగూడా, బైసన్ కుంట నీళ్ గాయ కుంట మహమ్మదాబాద్ అలీ నగర్ వాచ్ టవర్, అటవీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా అడవి, వన్యప్రాణుల రక్షణకు అటవీ అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి తెలుసుకున్నారు. అటవీ అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో జన్నారం ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ సుష్మారావు బీట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.



## పాము కాటు బాధితుడికి పరామర్శ

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సిరికొండ మండలంలోని రాజంపేట గ్రామానికి చెందిన బందు పటేల్ ఇటీవల పాము కాటుకు గురయ్యాడు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆసువత్రిలోని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.



## శివసత్యనారాయణ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన



**జన్నారం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపాన ఉన్న పవిత్ర గోదావరి నది ఒడ్డున వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి రామాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శివ సత్యనారాయణ స్వామి ఆలయాల్లో దేవతామూర్తుల విగ్రహాలను, వగ్రహాల విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లను దర్శించుకున్నారు. విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం ఈ నెల 23 నుంచి వరుసగా మూడు రోజులు కొనసాగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు పూజారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నేటితో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయింది. కార్యక్రమంలో వేద పండితులు ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామ ప్రజలు మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్ నుంచి

## 12 మందికి ఉద్యోగాలు

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఇటీవల విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో ఆదిలాబాద్ బీసీ స్టడీ సర్కిల్ నుండి 12 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రాజలింగు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నాగేంద్ర, నీలవేణి, కార్తీక్, యోగేందర్ సింగ్, ఉదయ్, శ్రావణి, అమీర్, సాయి తరుణ్, కృష్ణంరాజు, విజయ్, ధనంజయ్, ప్రశాంత్ ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. వీరికి స్టడీ సర్కిల్ తరపున అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి కేంద్రీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థుల కోసం స్టడీ సర్కిల్ లో స్టడీ హాల్ లైబ్రరీ సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్ని రకాలైన పోటీ పరీక్షల పుస్తకాలు న్యూస్ పేపర్లు మ్యాగ్జిన్లు లభిస్తాయన్నారు.

# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా ప్రజావాణి కార్యక్రమమంలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేటట్లు చూడాలన్నారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు 95 శాతానికి పైగా సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. సర్వే వివరాల డాటా ఆన్లైన్ నమోదు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ ప్రక్రియ ను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. షిఫ్టుల వారీగా డాటా ఆన్లైన్ నమోదు ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ధర్నా




**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
దివ్యాంగులకు ఆసరా పెన్షన్‌కు ఆధాయ పరిమితి విధిస్తు తీసుకువచ్చిన జీఓ 17ను రద్దు చేయాలని ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఎం.నగేష్ డిమాండ్ చేశారు.సోమవారం ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ హెూరెత్తించారు. ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షుడు ఎం.నగేష్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగులకు పింఛన్ రూ. 6 వేలను ఇస్తామని సీఎం రేవంత్ ప్రకటించారని, ఏడాది పూర్తి అవుతున్న ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. హామీల అమలుతో పాటు జీవో 17ను రద్దు చేయాలన్నారు. 2014 నుంచి 2023 వరకు వికలాంగులకు కేటాయించిన బడ్జెట్ను సక్రమంగా అమలు చేయాలన్నారు. రాయితీ బస్సు పాస్లతో పాటు బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పీఆర్డీ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరిఫా, అనసూయ, పొచ్చన్న, మారుబాయి, పూజ, ఆత్మరాం పాల్గొన్నారు.

## చిన్నారులకు తప్పకుండా టీకాలు వేయాలి

### వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని వారికి క్రమం తప్పకుండ టీకాలను వేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. సోమవారం డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి హైదరాబాద్ నుంచి వచ్చిన ట్రైనర్లు ఏ విధంగా టీకాలు వేయాలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ మాట్లాడుతూ జిల్లాలోని చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి తక్కువగా ఉం టుందన్నారు. దాన్ని అధిగమించేలా వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా వేసేలా అవగాహన కల్పించాలన్నారు. మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు వారిని పర్యవేక్షిస్తు సూచనలు చేయాలని ఆదేశించారు. చలికాలంలో శ్వాసకోశ వ్యాధులు అధికంగా వస్తాయని వాటిపై ప్రజలను అప్రమత్తం చేస్తు జాగ్రత్తలను వివరించాలని సూచిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర అబ్జర్వర్స్ డేవిడ్, అతుల్, మురళి, జోత్స్న, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.





## ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ ఆస్పత్రిలోని నారాయణ బాబా ఫ్లెక్సీని ఓ ఫౌండేషన్ సభ్యులు చించివేయడం తమ మనో భావాలను దెబ్బతీస్తున్నాయని వారిపై చర్యలు తీసుకో వాలని నారాయణ బాబా భక్త మండలి సభ్యులు కోరారు. సోమవారం ఈ విషయమై ఎమ్మెల్యే పాయల శంకర్‌ను శాంతినగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సమస్యను విన్నవించి వినతిపత్రం అందించారు. భక్తుల మనోభావాలు తీసెలా వ్యవహించిన వారిపై చర్యలు తీసుకునేల కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భక్త మండలి సభ్యులు మాట్లాడుతూ ఈనెల 21న గురువారం ఓ ఫౌండేషన్ సభ్యులు తమ ఆధ్యాత్మిక గురువు నారాయణ బాబా ఫ్లెక్సీలని చించివేశారన్నారు. సేవ కార్యక్రమాలకు తాము వ్యతిరేకం కాదని, కానీ ఇతరుల మానోభావాలను దెబ్బతీసేల వ్యవహరించవద్దని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా రిమ్స్ లోని రోగి సహాయకులకు అన్నదానం చేస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో కూడా తమ సేవలను అందించామ న్నారు. కానీ ఓ ఫౌండేషన్ ప్రతినిధులు బాబా ఫ్లెక్సీలను చించివేయడం సరైన విదానం కాదన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మైదానంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి



**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, మైదానంలో మొరం పోయాలని కోరుతూ సీపీఐ బోథ్ మండల నాయ కులు ఎంపీడీఓ రమేష్ కు వినతి పత్రం అందించా రు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ లైటింగ్ లేకపోవడం రాత్రి వేళల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. అలాగే గ్రౌండ్లో ఎర్రమోరం పోసి చదును చేసి యువకులు ఆటలు ఆడుకోవడానికి అనుకూలంగా తయారు చేయాలని కోరారు. బోథ్ సిపిఐ పట్టణ అధ్యక్షుడు నరేష్, మున్నిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సంతూర్ ఉమెన్స్ స్కాలర్ షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

**కౌటాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కౌటాల మండల కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న 18 మంది విద్యార్థినిలు సంతూర్ ఉమెన్స్ స్కాలర్ షిప్ కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంగ కిరణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులకు ఎంపిక పత్రాలను అందిస్తూ, గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థుల కు ఇలాంటి స్కాలర్‌షిప్ ఉన్నత చదువులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా విప్రో సంతూర్ సంస్థకు కరస్పాండెంట్ చిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. చింతలమానేపల్లి మం డలం కర్జెల్లి గ్రామానికి చెందిన చౌదరి ఓంకార్ తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని, రెబ్బెన మండ లం ఎడవెల్లి గ్రామానికి చెందిన రాథోడ్ సునీత తన భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని, కెరమెరి మండల కేంద్రానికి చెందిన ఆత్రం నేహ తనకి మోడి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధి కల్పించాలని, ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని సూర్యనగర్ వాసులు తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తూ పోచమ్మ గుడి వరకు రోడ్డు వేయాలని, సిర్పూర్-యు మండలం ధనోర(పి) గ్రామానికి చెందిన రాథోడ్ ప్రియాంక తనకు ఆశ కార్యకర్త ఉద్యోగం ఇప్పించాలని, ఆసిఫాబాద్ పట్టణంలోని జనకాపూర్ వార్డుకు చెందిన కొండ మల్లయ్య తనకు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కాలానికి డబ్బులు ఇప్పించాలని, వాంకిడి మండలం ఖమాన గ్రామానికి చెందిన లోబడే దేవాజి తనకు వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని పలువురు అర్జీలు అందజేశారు. తహసీల్దార్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని జూమ్ విధానం ద్వారా ఆదేశించారు.



## ట్రాక్టర్ ఢీకొని యువకుడి దుర్మరణం




**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ట్రాక్టర్ ఢీకొని ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన రెహాన్ (19) అనే యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ లోని జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో సోమవారం ఉదయం రెహాన్ తన బైక్ తీసుకుని కాగజ్ నగర్ వెళు న్నారు. ఈ క్రమంలోనే మోతుగూడ వైపునుండి రాంగ్ రూట్ లో వచ్చిన ట్రాక్టర్ ఎదురుగా వచ్చి బైక్ ను ట్రాక్టర్ ఢీ కొనడంతో రెహాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని. రోడ్డు ప్రమాదానికి గల కారణాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## బారికెట్స్ అందజేత



**కాగజ్‌నగర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు 10 బారికెట్లను క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారు టౌన్ సీఐ రాజేంద్ర ప్రసాద్‌కు అందజేశారు. సోమవారం కాగజ్‌నగర్ క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషను పరిధిలో ప్రమాద హెచ్చరికల నిమిత్తం హనుమకొండ డివిజన్, ఏపీ టీఎస్ జోన్ వారి సౌజన్యంతో అందజేయడం జరిగిందని డివిజనల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు అందించిన బ్యారికేడ్లు ఎంతో ఉపయోగపడతాయని, వాటి నాణ్యత బాగుందని వారిని అభినందించారు. ఎస్ఐ సుధాకర్, క్రెడిట్ ఆక్సెస్ గ్రామీణ లిమిటెడ్ క్రెడిట్ ఆక్సెస్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు ఏరియా మేనేజర్ చంద్రశేఖర్, బ్రాంచ్ మేనేజర్ రామేశ్వర్, ఏపి రాష్ట్ర శాఖ బృందం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు సింహ గర్జన పోస్టర్ల ఆవిష్కరణ



**కాసిపేట, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో డిసెంబర్ 1న జరిగే మాలల సింహగర్జన బహిరంగ సభకు భారీ ఎత్తున మాల సోదరులు తరలి రావాలని జేఏసీ కన్వీనర్ తోగారు సుధాకర్ కోరారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు సింహ గర్జన సభ వాల్ పోస్టర్ ను మాల మహానాడు జేఏసీ మండల అధ్యక్షుడు మేడ సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం విడుదల చేశారు. ఎస్సీ వర్గీకరణ ను ఉపసంహరించుకోవాలని, మాలల ఐక్యతను చాటాలని జిల్లాకు కన్వీనర్ గజ్జెల్లి లక్ష్మణ్ అన్నారు.అనంతరం బన్న లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ మాలలు అందరూ ఒక్కతాటిపై వచ్చి హక్కులను సాధించాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూపాక సుధీర్, కో-కన్వీనర్ పుట్ట మధుకర్, కుంభాల రాజేష్, పలికిరి కనకరాజు, బన్న లక్ష్మణ్ దాస్, భూపెల్లి మల్లేష్, మేడ రామచందర్, మేడ చంద్రయ్య, బొజ్జ శరత్ రావ్, మేడ రాజన్న, రాజనర్సు పాల్గొన్నారు.

## జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**జైనూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కుడిమెత విశ్వనాథ్ కు సోమవారం ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి సుగుణ సన్మానించారు. చైర్మన్ పదవి వచ్చిన తర్వాత మొదటి సారి జైనూర్ మండలానికి వచ్చిన సంద ర్భంగా జైనూర్ మార్కెట్ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్‌ను సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకు పాటు పడాలన్నారు. సుగుణక్కను చైర్మన్ సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు

**తాండూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

తాండూర్ మండలంలోని మాదారం-3 అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులందరికీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించే పోషకాహారం అందిస్తూ, సకాలంలో గర్భిణీలకు, పిల్లల తల్లులకు ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు తెలియజేస్తూ పలు కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరు గుతుందని తమ సూచనలు పాటిస్తు గర్భిణీలు, మహిళలు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని ఆమె అన్నారు. అంగన్వాడి టీచర్ మీనా, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.



## 27న జాతీయ లోక్ అదాలత్ సమావేశం

**ఆసిఫాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో డిసెంబర్ 14న జిల్లా కేంద్రంలోని కోర్టు భవనం ఆవరణలో జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి గాను ఈనెల 27న సాయంత్రం 5 గంటల కు కోర్టు భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి. రమేష్ సోమవారం తెలిపారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూతగాదాలు, వివాహ, కుటుంబ కేసులు, వాహన ప్రమాదాలు, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ ఇతర కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తమ పరిధి లోని కేసుల పూర్తి వివరాలతో సన్నాహక సమావేశానికి హాజరు కావాలన్నారు.

## మండల విద్యాధికారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కుమ్మరి పోశెట్టి ని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల పోతన్న పాల్గొన్నారు.



## 45 పాన్ కార్డుతో ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

**బెల్లంపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సింగరేణి ఉద్యోగులందరూ ఆదాయ పన్ను శాఖ నిబంధన మేరకు తమ పాన్ కార్డును ఆధార్ కార్డుతో అనుసంధానం చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటి వరకు బెల్లంపల్లి ఏరియాలో సుమారు 15 మంది ఉద్యోగులు తమ పాన్ కార్డు ను ఆధార్ తో అను సంధానం చేసుకోలేదన్నారు. దీని జాప్యం కొనసాగితే ఆధాయ పన్ను నిబంధన ప్రకారం అదనంగా 20 శాతం జరిమానా విధించబడుతుందన్నారు.





## రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. అంతకుముందు పలు రిజిస్టర్లను పరిశీలించారు. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## మూగజీవాలంటే.. ఇంత అలుసా..!

**చింతలమానేపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన గుస్సా భీమయ్యకు చెందిన మూడు మేకలు సోమవారం అంతుచిక్కని వ్యాధితో అరగంట వ్యవధిలో మూడు మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. పిట్టలు రాలినట్టు మేకలు మృతి చెందుతుంటే పశు వైద్యులు మాత్రం పట్టించుకోవడంలేదని, పశువులు మృతి చెందుతున్నా కూడా పట్టించుకోని నాధుడే లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని, పశు వైద్యులను నియమించాలని గ్రామస్తులు కోరారు.







## ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలి

### కలెక్టర్ కుమార్ దీపక్..

**మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నస్పూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం నస్పూర్లో ఏర్పాటు చేసిన గాయత్రి బ్యాంక్ 50వ శాఖను జిల్లా సహకార అధికారి బి. సంజీవరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, బ్యాంక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వనమాల శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ శాఖ వినియోగదారుల ఆర్థిక ప్రగతికి చేయూత అందించాలని, 2000 సంవత్సరంలో స్థాపించబడిన గాయత్రి బ్యాంకు మల్టీస్టేట్ బ్యాంక్గా 2939.45 కోట్ల రూపాయల వ్యాపారాన్ని సాధించి 50 శాఖలతో ముందుకు సాగుతుందని, ఆర్థిక క్రమశిక్షణతో ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ 24 సంవత్సరాల కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 50 శాఖలతో, 7 లక్షల 39 వేల మంది వినియోగదారులను కలిగి ఉండి అన్ని విధాలుగా అభివృద్ధిని సాధించిందని అన్నారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు యందు మొబైల్ బ్యాంకింగ్, ఎ.ఇ.పి.ఎస్., యు.పి.ఐ., ఎ.టి.ఎమ్. సేవలు, ఆర్.టి.జి.ఎస్. వంటి సాంకేతిక సేవలతో పాటుగా నిరక్షరాస్యులకు సహాయకంగా ఉండేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు అవసరమైన ఫోటో, జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి, వర్తక, వాణిజ్య వర్గాల ప్రజలకు కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా సేవలందించడమే బ్యాంక్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బింగి తిరుపతి, బ్యాంక్ జనరల్ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కైరిగూడ ఓసీలో సేఫ్టీ జీఎం పర్యటన

**బెల్లంపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలోని కైరిగూడ ఓసీపీలో సోమవారం రీజియన్ సేఫ్టీ జీఎం కె.రఘుకుమార్ పర్యటించారు. బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్ తో కలిసి ఆయన ఓసీని సందర్శించి రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేశారు. 55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాల నిర్వహణ కోసం ఏర్పాట్లను ముమ్మరం చేయాలన్నారు. కళాకారులు పాటలు, నాటిక ద్వారా రక్షణ ప్రాముఖ్యతను ఉద్యోగులకు వివరించి, విస్తృతంగా ప్రచారం



చేయాలని సంబంధిత అధికారులను సేఫ్టీ జీఎం ఆదేశించారు. అనంతరం రక్షణ చర్యల గురించి అధికారులతో సేఫ్టీ జీఎం సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం కె.రాజమల్లు, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

## దిలావర్పూర్‌లో పర్యటించిన ట్రైనీ ఐఏఎస్‌లు

**దిలావర్‌పూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ, విద్యార్థుల విద్యా నైపుణ్యాల ను పరిశీలించారు. శిక్షణలో భాగంగా ప్రభుత్వ పాఠశాల లో విద్యా వ్యవస్థపై అవగాహన పొందినట్లు తెలిపారు. వీరి వెంట ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీఓ గోవర్ధన్, తదితరులు ఉన్నారు.





## మహిళా శక్తి క్యాంటీన్‌లతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల సాధికారతకు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా స్థానిక సంస్థల అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని వైద్య కళాశాలలో మహిళా శక్తి క్యాంటీన్‌ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సంఘాలకు మహిళా శక్తి క్యాంటీన్లు ఆర్థికంగా బలపడడానికి తోడ్పడతాయన్నారు. ఈ మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వైద్య విద్యార్థులకు పరిశుభ్రతతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం వైద్య విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందితో మాట్లాడుతూ, కళాశాలలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి క్యాంటీన్ వినియోగించుకొని మహిళా సాధికారితకు చేయూతనివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ చౌక్‌లో నిరసన కార్యక్రమం

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణంలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల జిల్లా సంయుక్త సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరును ఖండిస్తూ కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26న పట్టణంలోని కిసాన్ చౌక్‌లో నిరసన కార్యక్రమం చేపడుతున్నామన్నారు.




## ఎమ్మెల్సీ ముసాయిదా జాబితా

**కాగజ్‌నగర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
టీచర్స్ మరియు పట్టభద్రుల ఓటరు ముసాయిదా జాబితాని స్థానిక పోలింగ్ బూత్ గవర్నమెంట్ హై స్కూల్ (ఓల్డ్) తె/మి. ఉ /మి నందు పబ్లిష్ చేయడం జరిగింది. తహసీల్దార్ ఆఫీస్ నందు కూడా ఓటరు జాబితా అందుబాటులో ఉంటుంది అని కాగజ్‌నగర్ ఎమ్మార్వో కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వ తేది లోపు తహసీల్దార్ ఆఫీస్ కాగజ్ నగర్ నందు సంప్రదించగలరని తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో లక్సెట్టిపేట మండలంలోని చెరువు ఎఫ్. టి. ఎల్., బఫర్ జోన్ పరిధిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జన్నారం మండలం పొనకల్ గ్రామానికి చెందిన జూల రాజన్న తాను ధరణి పోర్టల్ లో చేసుకున్న దరఖాస్తును త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన గాడిపెల్లి సుధాకర్ ఇందారం ఓపెన్ కాస్టులో ముంపునకు గురైన తన భూమికి సంబంధించి నష్టపరిహారం ఇప్పించాలని అర్జీ సమర్పించారు. లక్సెట్టిపేట మండలం గుల్లకోట గ్రామానికి చెందిన మల్లేశం తమ గ్రామానికి మిషన్ భగీరథ నీటి కొరకు పైప్ లైన్లు, నల్ల కనెక్షన్లు ఇచ్చారని, నీటిని అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాజీపేట మండలం గుల్లాపహాడ్ గ్రామానికి చెందిన కుంరం విజయలక్ష్మి తాను 2018లో ముత్యంపల్లి అంగన్వాడి కేంద్రం-1 కొరకు జరిగిన నియామకాలలో ఎంపిక అయ్యానని, ఈ విషయమై విచారణ జరిపి తనకు నియామక పత్రం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన మొహమ్మద్ యూసఫ్ హుస్సేన్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మినీ డిస్నీల్యాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం వెంచపల్లి గ్రామానికి చెందిన వేల్పుల లింగక్క తనకు గ్రామ శివారులో భూమి ఉందని తనకు పంట రుణం, రైతుబంధు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలో గర్మిళ్ల ప్రాంతానికి చెందిన బైరి భానుమతి తనకు గల భూమికి సంబంధించి నూతన పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు పట్టణంలోని వీధి కుమ్మరి బొగుడ ప్రాంతానికి చెందిన సర్వర్ ఉ న్నిసా బేగం ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తమ ఇల్లు మొత్తం కూలిపోయి ఇంటిలోని విలువైన సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది, తమకు నష్టపరిహారంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

### ఐటీడీఏ ఏపీవో వసంతరావు



ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీవో వసంతరావు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల అర్జీలను స్వీకరించారు. ఇంద్రవెల్లి మండలం వాడగావ్ గ్రామానికి చెందిన విజయలక్ష్మి తనకి ఏదైనా ఉద్యోగం ఇప్పించమని, ఉట్నూర్ మండలం చిన్నూగూడ గ్రామానికి చెందిన దుర్గు బాయి తనకు వర్ధాప్య పెన్షన్ మంజూరు చేయించామని, ఇచ్చోడ మండలం దుప్పర్పేట్ గ్రామానికి చెందిన విలాస్ తనకి జిరాక్స్ సెంటర్ కొరకు లోన్ కల్పించామని కోరారు. పింఛన్, రెండుపడక గదుల ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో, ఏపీఓ (పివిటిజి)మెస్రం మనోహర్,పీహెచ్ఓ సందీప్ కుమార్,(పేసా కోఆర్డినేటర్) వసంతరావు , డిపిఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు పాల్గొన్నారు.

### తొలి ఆదివాసీ ఐఏఎస్ మడావి తుకారం

# వర్ధంతి సభను జయప్రదం చేయండి



### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
29న ఉట్నూర్ మండలంలోని లక్కిటిపేట గ్రామంలో తొలి ఆదివాసి ఐఏఎస్ మడవి తుకారం 26వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వర్ధంతి సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ వర్ధంతి సభకు రావాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ ప్రాంత ఆదివాసీ ప్రజల కోసం మడవి తుకారం ఎనలేని సేవలందించారని అన్నారు. ఉట్నూర్ మండలంలోని లక్కిటిపేట గ్రామంలో ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన ఆయన ఎన్నో పదవులను చేపట్టి సమాజ హితం కోసం పని చేశారని, వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. మడవి తుకారం స్మారకార్థం వాలీబాల్ పోటీలను సైతం నిర్వహించడం జరుగుతుందని, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మడవి తుకారం వర్ధంతి సభ నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మాలల సింహగర్జనకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
డిసెంబర్ 1న హైదరాబాద్లో మాలల ఆధ్వర్యంలో తలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభకు రావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ను క్యాంపు కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల మాల సంఘం నాయకులు కలిసి ఆహ్వానం అందించారు. ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు మాల సంఘం సభ్యులు తెలిపారు.

# డిసెంబర్ 1న ఉయిక సంజీవ్ సంస్మరణ సభ



ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ అకాల మరణంతో ఆదివాసీలు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఆయన మరణించిన వార్త మరికొన్ని గ్రామాలలో ఇంకా పూర్తిగా తెలియలేదు. ఆయనకు ఘన నివాళులు అర్పించేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కేంద్ర బిందువుగా ఉన్న ఉట్నూర్లోని కుమ్రం భీం కాంప్లెక్ మీటింగ్ హాలులో డిసెంబర్ 1నాడు సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుంది. ఆదివాసి ఉద్యమ నేతగా పనిచేసిన ఆయనకు ఆదివాసీ దళిత బహుజనులు ప్రజాస్వామికవాదులు అందరూ నివాళులర్పించేందుకు ఉట్నూర్ కేంద్రంగా సంస్మరణ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందరికి మధ్యగా ఉండే ఉట్నూర్ లో ఆదివాసి ఉద్యమ నేత ఉయిక సంజీవ్ సంస్మరణ సభ కు అందరు తరలివచ్చి నివాళులు అర్పించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తుడుం దెబ్బ రాష్ట్ర కోకన్వీనర్ గోడం గణేష్,జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాది రావు,రాష్ట్ర సలహాదారు సేడ్మకి సీతారాం, ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గోడం రేణుక, ఉట్నూర్ మండల అధ్యక్షుడు పేందూరు మూర్తి పిలుపునిచ్చారు.

### నిబంధనలు పాటించని పలువురు

# వ్యాపారులకు జరిమానా

నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
నిబంధనలు పాటించని పలువురు వ్యాపారస్తులకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ జరిమానా విధించినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రత్యూష తెలిపారు. గత కొన్ని రోజులుగా జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఆయా దుకాణాల్లో ఆహార పదార్థాల విషయంలో ప్రభుత్వ నియమాలను పాటించనట్లు గుర్తించి, నివేదికలను అదనపు కలెక్టర్కు అందజేసినట్లు ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రత్యూష తెలిపారు. నివేదికల తుది విచారణ అనంతరం అదనపు కలెక్టర్ ఆయా దుకాణదారులకు మొత్తం 4 లక్షల 20 వేల రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. ఖానాపూర్ పట్టణంలో అక్రమంగా గుట్కా విక్రయిస్తున్నందుకు, ఆహార పదార్థాల లేబులింగ్ సరిగ్గా వేయనందుకు గాను రాందేవ్ జెనరల్స్ దుకాణానికి 1 లక్షా యాభై వేల రూపాయలు, రుద్రాన్ష్ మిఠాయిల దుకాణానికి, ఆహార పదార్థాల విక్రయ లైసెన్సును లేకుండానే ఆహార పదార్థాలు అమ్ముతున్నందుకు, గడువు తీరిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నందుకు గాను రెండు లక్షల రూపాయలు, ముధోల్ లోని బాలాజీ కిరాణా దుకాణానికి పురుగు పట్టిన కందిపప్పు విక్రయిస్తున్నందుకు గాను 70 వేల రూపాయలు అదనపు కలెక్టర్ జరిమానా విధించినట్లు తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన నిర్మల్ మండలం మూటాపూర్లో సోమవారం చోటుచేసుకుంది. గ్రామ శివారు లోని కర్తన్ వాగు నీటిలో సుమారు 50 సం. వయసు ఉన్న ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైందని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడు లుంగీ, షర్ట్ ధరించి ఉన్నాడని గుర్తు పట్టినవారు పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# పెన్షన్ను పునరుద్ధరించండి సార్..!

ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)
తన చిన్నతనంలోనే తల్లిదండ్రులిద్దరు చనిపోయారని తనకు వచ్చే పెన్షన్ ఆగిపోయిందని ఓ బాలుడు వాపోయాడు. ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశాడు. పట్టణంలోని పర్మోట కాలనీకి చెందిన అశుతోష్ వర్మ మహారాష్ట్రలో ఉండే మేనమామ ఇంటికి వెళ్లి వసతిగృహంలో ఉంటూ చదువుకుంటున్నట్లు పేర్కొన్నారు. తనకు రూ.4వేల పెన్షన్ వచ్చేదని 5 నెలలుగా రావడం లేదన్నారు. అధికారులు పెన్షన్ వచ్చేలా న్యాయం చేయాలని కోరాడు.





## కుక్కలు, కోతుల బారి నుంచి రక్షించండి..

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్న కుక్కలు, కోతుల బెడదతో నిర్మల్ పట్టణ ప్రజలు లబోదిబో మంటున్నారు. ఎన్నో సంఘటనలు జరుగుతున్నప్పటికీ సంబంధిత పురపాలక సంఘ పాలకవర్గం వాటి బెడద నుండి రక్షణ చర్యలు తూతూ మంత్రంగా మాత్రమే సాగుతున్నాయి . గతంలో కోతులు, కుక్కల దాడిలో గ్రాయాల పాలైన సంఘటనలు కూడా కోకొల్లలుగా ఉన్నాయి. అయినప్పటికీ నిర్మల్ మున్సిపాలిటీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో వీటి సంఖ్య పెరగడమే కాకుండా రోడ్డుపైన వెళ్లే జనులు ఎక్కడ తమపై ఎగబడతాయో అంటూ బిక్కు బిక్కుమంటూ రోడ్లపై వెళ్తున్నారు . నిర్మల్ మండలంలోని చించోలిలో కోతుల సంతతిని పెరగకుండా నివారించడానికి, ఎంసిఆర్ రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ కోతుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతూనే ఉంది తప్ప తరగడం లేదు అంటున్నారు . చాలాసార్లు కోతులు ,కుక్కల బెడద నుండి రక్షించాలంటూ పలువురు పురపాలక సంఘంలో విజ్ఞాపనలు ఇచ్చినప్పటికీ అవి బుట్ట దాఖలు అవుతున్నాయని అనుకుంటున్నారు . ఇదిలా ఉండగా సోమవారం ఎంఐఎం నిర్మల్ 29వ వార్డు కౌన్సిలర్ ముజాహిద్, మాజీ కౌన్సిలర్ రఫీ అహ్మద్ ఖురేషి ఆధ్వర్యంలో ఒక ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలసి తక్షణం కుక్కలు, కోతుల బెడద నుండి ప్రజలను రక్షించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.



### కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన
## గల్ఫ్ బాధితుడు రాథోడ్ నాందేవ్

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

కొద్దిరోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం కువైట్ కు వెళ్లి తన విధి నిర్వహణలో భాగంగా ఎడారిలో ఒంటెలు కాస్తూ, అనుకోకుండా సరిహద్దు దాటి సౌదీ అరేబియా దేశంలోకి అడుగుపెట్టి కష్టాల్లో చిక్కుకొని కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చిన జిల్లాకు చెందిన ముధోల్ మండలం రువ్వి గ్రామస్తుడు రాథోడ్ నామ్ దేవ్ సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో తన కుటుంబంతో కలిసి కలెక్టర్‌కు, జిల్లా అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాందేవ్ మాట్లాడుతూ, తాను కష్టాల్లో చిక్కుకున్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సహాయం చేసిన కలెక్టర్‌కు కుటుంబసభ్యులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా తనకు ఉపాధి కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రాథోడ్ నాందేవ్ సురక్షితంగా తిరిగి రావడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. గల్ఫ్ బాధితునికి స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వెళ్లాలనుకున్నవారు అనధికార ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం గుర్తించిన ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని సూచించారు.

# విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి





**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేయడం ద్వారా వారిని స్వతంత్ర పాఠకులు గా తీర్చిదిద్దవచ్చునని మండల విద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం బీంపూర్ మండలంలోని పిప్పల్కోటి మండల ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి ఒక రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్, వారి సహకారంతో కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్‌కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయంతో మండల మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆన్నారు. రూమ్ టు రీడ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన ఈ మోడల్ లైబ్రరీలో వివిధ రకాల రంగురంగుల కథల పుస్తకాలను, పఠన సామాగ్రి ద్వారా విద్యార్థుల్లో విద్య సామర్థ్యాలు పెంపొందించవచ్చని, తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద మంచి విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో పాటు సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా బోధన జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో రూం టు రీడ్ ఇండియా ట్రస్ట్ ద్వారా అన్ని మండలాల్లో మోడల్ లైబ్రరీస్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ గ్రంథాలయాల ద్వారా విద్యార్థుల్లో అర్థవంతమైన పఠన సామర్థ్యాలు పెంపొందించి తద్వారా తరగతి వారి కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, తల్లిదండ్రులు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విలాస్, శ్యాంసుందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, రూమ్‌టు రీడ్ టీం సభ్యులు మహేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# షిర్డీలో 'బాయిజమ్మ' వారి సాయి భోజన్

### బెల్లంపల్లి నుండి తరలివెళ్లిన 108 మంది ట్రస్ట్ సభ్యులు, సేవకులు






**బెల్లంపల్లి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ 5వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం మధ్యాహ్నం షిరిడీలోని కండోభ దేవాలయం వద్ద గల సాయి ఆశ్రమ పాఠశాలలో ట్రస్ట్, దాతల సహకారంతో షిరిడిలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ఈ మహా కార్యక్రమం కోసం ట్రస్ట్ తరఫున సభ్యులు, సేవకులు 108 మందిమి రెండు రోజుల ముందుగానే షిరిడి కి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు.

**సనాతన ధర్మంలో భాగంగా సేవ...**

బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ సనాతన ధర్మంలో భాగంగా ప్రతి సంవత్సరం శిరిడీలో అన్నదాన సేవ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగుతోందని వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. ట్రస్ట్ కార్యక్రమంలో భాగంగా నిత్యం పేద ప్రజలకు, విద్యార్థులకు, భక్తులకు, మారుమూల దళిత, గిరిజన, బలహీన, వెనుకబడిన తరగతుల వారికి అన్నదానం, చలికాలంలో దుప్పట్ల పంపిణీ వంటికార్యక్రమాలు చేపట్టుతున్నట్లు పేర్కొన్నారు.

**చాలా గొప్ప కార్యక్రమం...**

షిరిడీలో కండోభ దేవాలయం వద్ద గల సాయి ఆశ్రమ పాఠశాలలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం చాలా గొప్ప కార్యక్రమం అని సాయి ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు దుబల్ అభిమన్యు ఖండు అన్నారు. బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ వారు ఈరోజు ఇంత పెద్ద కార్యక్రమం చేపట్టడం గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వారిని అభినందించారు.

**బాయిజమ్మ నివాసం సందర్శన...**

అన్నదానం అనంతరం బాయిజమ్మ నివాస గృహం సందర్శించి షిరిడి సాయి మహిమలు, బోధనలు సేవలు ట్రస్ట్ వారికి చూపించడం జరిగింది. బాయిజమ్మ సాయి పేరు మీద అన్నదాన సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

వచ్చేనెల 1న హైదరాబాదు లోని జింఖానా గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నిర్మల్ జిల్లా పిలుపునిచ్చింది. సోమవారం ఆ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మణ చందా మండల లోని చింతల్ చందా గ్రామంలో వాల్ పోస్టర్లు , కరపత్రాలను విడుదల చేయడం జరిగింది . ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్, కుంటోల్ల వెంకట స్వామి మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జన, మాలల ఆత్మగౌరవ బహిరంగ సభను జయప్రదం చేయడానికి నిర్మల్ జిల్లా నుండి ఇంటికి ఇద్దరు చొప్పున మాలలు అందరూ తరలిరావాలని తెలిపారు . బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్స్ , కరపత్రాలను విడుదల చేసి మండల కేంద్రాల్లో మాల సంఘం సభ్యులు ,నాయకులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు ఎల్మల రాజేశ్వర్, ఎరోల్ల పురుషోత్తం, రొడ్డ గంగన్న,ఈశ్వర్, ముతన్న,సుధాకర్,లుతదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో చోరీ..



**లోకేశ్వరం, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఆదివారం రాత్రి లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అశోక్ వివరాల ప్రకారం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అర్చకులు రోజువారి లాగే పూజలు నిర్వహించి, ఆలయానికి తాళం వేసి వెళ్లారు. అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు తాళాన్ని పగలగొట్టి సూమారు 11 గ్రాముల బంగారం, 15 గ్రాముల వెండి ఆభరణాలు అపహరించినట్లు తెలిపారు.

# రోడ్డుపైనే ఫెన్సింగ్..

## చోద్యం చూస్తున్న అధికారులు

**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మర్లపల్లి రోడ్డు అలాగే జీడిపల్లె కు వెళ్లే మార్గంలో ఆర్ అండ్‌బి రహదారిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా కొందరు ప్రబుద్ధులు రోడ్డుపైనే దర్జాగా కంచెతో ఫెన్సింగ్ వేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఆర్‌అండ్‌బి అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. రోడ్డుపైకి తారు పెన్సింగ్ రావడంతో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని అంటున్నారు. గతంలో జీడిపల్లె వెళ్లే మార్గంలో తమ చేల సరిహద్దులను దాటుకుని రోడ్డుపై కంచె వేయడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పుడు మహారాష్ట్రకు వెళ్లే డబుల్ రోడ్డు అయినా మంగ్లపెల్లి శివిని రోడ్డులో కూడా రోడ్డుపైకి కంచె ఏర్పాటు చేస్తున్నారు. సంబంధిత అధికారులు తమ చేల సరిహద్దుల వరకు మాత్రమే కంచె ఏర్పాటు చేసుకునేలాగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# బెటాలియన్‌ను సందర్శించిన డీఐజీ

**మంచిర్యాల, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

గుడిపేట 13వ బెటాలి యన్‌ను టీజీఎస్‌పీ బెటాలియన్స్ డీఐజీ షర్ఫుద్దీన్ సిద్దిఖీ సోమవారం సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన పర్యటించారు. ఆయనకు కమాండెంట్ వెంకటరాములు స్వాగతం పలకగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డీఐజీ ప్రధాన కార్యాలయం ఆవరణలో మొక్కనాటారు. పలు విభాగాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. విధి నిర్వహణలో ప్రతీ ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో క్రమశిక్షణ

**మందమర్రి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**



స్కౌట్స్‌అండ్ గైడ్స్‌లో చేరడం వల్ల ప్రతి విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉంటారని జీఎం దేవేందర్ తెలిపారు. సోమవారం సింగరేణి పాఠశాల మైదానంలో స్టాండర్డ్ జడ్జింగ్ క్యాంప్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరడం ద్వారా దేశం పట్ల భక్తి శ్రద్ధలతోపాటు స్కౌటింగ్, స్కిల్స్, టీం వర్కు పెరుగుతాయన్నారు. సమాజ అభివృద్ధికి పాటు పడతారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో ప్రతీ అంశాన్ని విద్యార్థులు పరిశీలించాలన్నారు. అంతకుముందు స్కౌట్స్ అండ్ గైడ్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. గోదావరిఖని, శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి నుంచి 60 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. సింగరేణి పాఠశాల కరస్పాండెంట్, పర్సనల్ మేనే జర్ శ్యాంసుందర్, హెచ్‌ఎం పురుషోత్తం, మాస్టర్ భాస్కర్, శక్తికు మార్, కృష్ణకుమార్, శ్రీనివాస్, కల్పన, కరిష్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి బలవన్మరణం

**ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండలంలోని శ్యామనాయక్ తాండకు చెందిన జాదవ్ భిక్కు(34) ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. ఆయన బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం విద్యుత్ శాఖలో అన్ మ్యాన్ కార్మికుడిగా పనిచేస్తున్న భిక్కు కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. దీంతో మనస్థాపం చెంది విషం తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఆదిలాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమ వారం మృతిచెందాడని ఆయన బంధువులు తెలిపారు. మృతునికి భార్యతో పాటు ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు.



# పల్లెల్లో మొదలైన.. పంచాయతీ సందడి




- పల్లెల్లో మొదలైన పంచాయతీ కోలాహలం
- పల్లెలకు మళ్లీ ఎన్నికల కళ..
- పంచాయతీ ఎన్నికలకు లోకల్ లీడర్లు రెడీ
- కులగణన ముగియగానే నోటిఫికేషన్..
- ముందుగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు..
- ఆశావహులను కలవర పెడుతున్న రిజర్వేషన్లు
- మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో ఉత్కంఠ
- మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు
- స్థానిక పోరుపై యువత గురి

**ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి**

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 473 గ్రామపంచాయతీలు, 3850 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసి, ఎంపీపీలు 158, మంచిర్యాల జిల్లాలో 318 గ్రామ పంచాయతీలు, 2740 వార్డులు, 16 జడ్పీటీసీలు 130 ఎంపిటిసి స్థానాలకు, అదే విధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 340 గ్రామ పంచాయ తీలు ఉండగా, 2880 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసిలు, 123 ఎంపీటీసీ స్థానాలకు, నిర్మల్ జిల్లాలో 403 గ్రామపం చాయతీలు, 3343 వాడు స్థానాలు, 18 జెడ్పిటిసిలు, 156 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంక్రాంతి పండుగకు కొత్త సర్పంచులు వస్తారని ప్రకటించడం, అదే క్రమంలో ఇటీవల వేములవాడలో విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక సంస్థల్లో తమ కార్యకర్తలు సత్తా చాటుతారని, ప్రకటించడం వంటి పరిణామాలతో జిల్లాలోని ఆశావహుల్లో ఉత్సాహం నింపింది. గ్రామాల్లో రిజర్వేషన్ల ప్రక్రియపై ఉత్కంఠ నెలకొన్నా పెద్దలను పలకరిస్తూ తమ ప్రాబల్యాన్ని పెంచుకుంటున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో బీసీ కమిషన్ అభిప్రాయాలు సేకరించడం, సమగ్ర కుటుంబ సర్వేలో కులగణన చేస్తుండడంతో ఎన్నికల పక్రియ ముందుకువస్తుందని భావిస్తున్నారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా పోటీల్లో ఉండేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

రాష్ట్రంలో సర్పంచ్ పోరుకు త్వరలోనే నగారా మోగనుంది. డిసెంబర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పాలనలో ఊపు మీద ఉన్న కాంగ్రెస్ సర్కార్ గ్రామ పంచాయతీలన్నింటినీ కైవసం చేసుకునే ప్లాన్‌లో ఉంది. దీంతో పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఎన్నికల ఏర్పాట్ల కోసం అధికారులు ముమ్మరం చేస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పంచాయతీ అధికారులు అందుకు అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.పంచాయతీల పాలన ఈ ఏడాది జనవరితో ముగియగా, జిల్లా పరిషత్, మం డల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం జూలైతో ముగిసింది. సుమారు ఏడాదిగా పల్లెల్లో పాలన లేకపోవడంతో సమస్యలతో సతమవుతున్నాయి. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఇప్పటి నుంచే తమ ప్రయత్నాలను క్షేత్రస్థాయిలో ముమ్మరం చేస్తున్నారు. స్థానిక సంస్థలకు ఇప్పుడున్న రిజర్వేషన్లను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించినప్పటికీ మార్పులు చేర్పులు జరిగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం ప్రభుత్వం బీసీ కుల గణన సర్వే జరుపుతున్నందున జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నీతో పంచాయతీ వార్డులు మొదలుకొని ఎంపిటిసి, ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాల వరకు రిజర్వేషన్లు మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంతకాలం రిజర్వేషన్లు అనుకూలించక పోటీకి దూరంగా ఉన్న బీసీ సామాజిక వర్గాలు కులగణన అనంతరం రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉండటంతో పోటీ చేసేందుకు తహతహలాడుతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం పోటీ చేనున్న వారి సంఖ్య ఉమ్మడి జిల్లాలో బాగా పెరగనుందని స్థానిక వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో రిజర్వేషన్లు అనుకూలంగా వస్తాయి అని నమ్మకంతో ప్రజల్లో తమ ఉనికిని చాటుకునేందుకు ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసుకుంటున్నారు.

నేపథ్యంలో ముందుగా ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించిన అనంతరమే సర్పంచ్ ఎన్నికలకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అయితే మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా అధికారులు ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేశారు.. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టం సవరణ చేయడంతో రిజర్వేషన్లు పదేళ్ల వరకు కొనసాగేలా మార్పులు చేసింది కానీ బీసీ కులగరణ జరుగుతుండడంతో తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్‌లోగా కూడా గణన సర్వేషన్లు ఖరారు చేసి పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో వీటి ఆధారంగానే రిజర్వే విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో పంచాయతీ ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న ఆశావాహులు మరో నాలుగు నెలల పాటు ఆగక తప్పదు అంటున్నారు. ఇక విలీన గ్రామాల ఎన్నికలపై ఉత్కంఠ నెలకొంది... తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాల్లోని చుట్టుపక్కల గ్రామాలను మునిసిపాలిటీలో విలీనం చేసింది. దీంతో మునిసిపాలిటీలో విలీన గ్రామాల పరిస్థితిపై సర్వత్ర జోరుగా చర్చ సాగుతోంది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా గుర్తించి ప్రభుత్వం విలీన గ్రామాలకు ఆమోదం తెలిపింది. అయితే మునిసిపాలిటీలో విలీనం అయ్యే గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తారా.. లేక మునిసిపల్ ఎన్నికలతో పాటే అక్కడ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది. దీనిపై ప్రభుత్వం కూడా విధానపరమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉండడంతో ఈ గ్రామాల్లోని ఎన్నికల నిర్వహణ ఉత్కంఠగా మారింది.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో స్థానిక పోరుకు అంతా రెడీ అయ్యింది. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు దశల్లో సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు ప్రభుత్వం అంత సిద్ధం చేసింది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో 473 గ్రామపంచాయతీలు, 3850 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసి, ఎంపీపీలు 158 ఎంఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఇంతకుముందు ఈ పదవుల్లో కొనసాగిన వారు పదవి విరమణ పొంది నెలలు గడుస్తున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో 318 గ్రామ పంచాయతీలు, 2740 వార్డులు, 16 జడ్పీటీసీలు 130 ఎంపిటిసి స్థానాలకు, అదేవిధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 340 గ్రామపంచాయ తీలు ఉండగా, 2880 వార్డు స్థానాలు, 17 జడ్పిటిసిలు, 123 ఎంపీటీసీ స్థానాలకు, నిర్మల్ జిల్లాలో 403 గ్రామపం చాయతీలు, 3343 వాడు స్థానాలు, 18 జెడ్పిటిసి లు, 156 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ నోటిఫికేషన్ జారీ చేసిన వెంటనే పల్లెలో ఎన్నికల సందడి వేడెక్కనుంది. ఆశావాహులు టికెట్లు సాధించేలా ఎవరికి వారే ప్రయత్నం చేస్తున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఓటర్ జాబితా ఇప్పటికే అధికారులు సిద్ధం చేసి ఉంచారు.

సాంకేతిక కారణాలు, రూ.2లక్షలకు పైగా రుణాలు ఉన్నవారి అప్పులు మాఫీ చేసేందుకు సిద్ధ మైంది. దీంతో పాటు రైతు భరోసాకు కూడా ప్లాన్ చేస్తోంది. గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కారం పూర్తి చేస్తున్న సర్కార్ ఇదే అదనుగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని యోచిస్తోంది. 2024, డిసెంబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. 2025 జనవరి నెలలో గ్రామాలకు కొత్త సర్పంచ్‌లు రానున్నారు. ఈ ఎన్నికలు 2024, ఫిబ్రవరి నెలలో సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సమయంలో, ప్రభుత్వం ఇంచార్జీల పాలన నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగే తొలి సర్పంచ్ ఎన్నికలు కావడం విశేషం. ఈ నేపథ్యంలో, అధికార కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే సర్పంచ్ ఎన్నికలకు గ్రౌండ్ ప్రిపరేషన్ ప్రారంభించగా, భారీ సంఖ్యలో తమ అనుకూల వ్యక్తులను గెలిపించుకునే వ్యూహాన్ని తయారుచేస్తున్నట్లు తెలుస్తోంది. సమస్యలు పరిష్కారం, ఇచ్చిన హామీలు పూర్తి చేశామని చెప్పుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. గ్రామాల్లో ఓట్లన్ని కాంగ్రెస్‌కు పడతాయనే ఆశలో రేవంత్ సర్కార్ ఉంది.

సంక్రాంతి నాటికి సర్పంచులు... పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోని నాయకుల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలపై జోష్ పెరిగింది. గత పాలకవర్గాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు బీఆర్‌ఎస్‌కు చెందిన వారే కొనసాగారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ నుంచి గెలుపొందిన తరువాత గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం రాజకీయ పరిణామాలు మారడంతో మళ్లీ బీఆర్ ఎస్‌కు వెళ్లిన వారు సొంత గూటికి చేరుకుంటున్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలపై ఆశలు పెంచుకొని పార్టీ పెద్దల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం మొదలు పెట్టారు. ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకున్నవారు ఈసారి తమకు పదవీ యోగం ఉంటుందనే ఆశగా ఉన్నారు. మరో వైపు ఈసారి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు యువత ఉత్సాహంతో ఉన్నారు.



## బోల్తా పడిన 'కాంతర' బస్సు

కన్నడ డైరెక్టర్ కమ్ హీరో రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో నటించిన 'కాంతార' సినిమా భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాకు ప్రీక్వెల్ రాబోతోంది. ప్రస్తుతం షూటింగ్ జరుపు కుంటోంది. ఈ క్రమంలోనే తాజాగా కాంతార చాప్టర్ 1కు చెందిన ఆర్టిస్టుల బస్సు ప్రమాదానికి గురైంది. షూటింగ్ కోసం జూనియర్ ఆర్టిస్టులను తీసుకెళ్తున్న మినీ బస్సు బోల్తా పడింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కోస్తాలోని ప్రత్యేకమైన ప్రాంతాల్లో తెరకెక్కుతోంది. ఇప్పటికే రెండు షెడ్యూల్స్‌ను పూర్తి చేసుకుంది. అయితే ఈ టీమ్ మొత్తం ముదూరులో డ్యాన్స్ షూట్ పూర్తి చేసుకుని కొల్లూరులోని తమ హాస్టల్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిసింది. కొల్లూరు వైపు వెళ్తుండగా అనెజరీ దగ్గర ఆర్టిస్టుల మినీ బస్సు బోల్తా పడింది. ఎదురుగా వచ్చిన బైకును తప్పించబోతుంటే, బండి కంట్రోల్ తప్పి బస్సు బోల్తా పడినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 20 మంది జూనియర్ ఆర్టిస్టులు ప్రయాణిస్తున్నారని సమాచారం. అయితే వారందరికీ స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది.

## వేర్ ఈజ్ రాంగోపాల్ వర్మ..

ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో ప్రముఖ టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో నవంబర్ 19న విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మరోసారి నోటీసులు పంపించారు. సోమవారం విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. అయితే వర్మ అక్కడ లేకపోవడంతో పోలీసులు గాలింపు చేపడుతున్నారు. వర్మ ఫోన్ స్విచాఫ్ అని వస్తుందని తెలుస్తోంది. వర్మ తాను కోయంబత్తూరులో ఉన్నట్టు ట్వీట్ చేయగా.. మరోవైపు సోషల్ మీడియాలో అకౌంట్ హ్యాండిల్స్ మాత్రం హైదరాబాద్‌లోనే చూపిస్తున్నాయట. వర్మకు ఓ ప్రముఖ నటుడు తన ఫాంహౌజ్‌లో ఆశ్రయం ఇచ్చినట్టుగా వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ మేరకు శంషాబాద్, షాద్ నగర్ దగ్గర రెండు ఫాంహౌజ్‌లపై ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఇంతకీ వర్మ ఇంతకీ ఎక్కడున్నారో మరి అంటూ నెట్టింట తెగ చర్చ జరుగుతోంది.



# ప్రభాత సమాచారం

# MOVIE TIME



## ఓటీటీలోకి లక్కీ భాస్కర్

'లక్కీ భాస్కర్' సినిమాతో మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సూపర్ సక్సెస్ అందుకున్నాడు. బ్యాంకింగ్ సెక్టార్‌లో జరిగే స్కాం నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రానికి ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ ఇక ఓటీటీలో సందడి చేయనుంది. నెట్‌ఫ్లిక్స్‌లో నవంబర్ 28న ప్రీమియర్ కానుంది. నెట్‌ఫ్లిక్స్‌లో కూడా తెలుగుతోపాటు ఆయా భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.



## అతడెవరో అందరికీ తెలుసు..

నేషనల్ క్రష్ రష్మిక మందన్న గురించి తెలిసిందే. టాలీవుడ్ టు బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా కెరీర్‌లో ముందుకెళ్తోంది. గతేడాది యానిమల్ చిత్రంతో భారీ విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ అరడజనుకు పైగా సినిమాలను చేస్తోంది. అయితే ఈ భామ టాలీవుడ్‌కు చెందిన ఓ హీరో రిలేషన్‌లో ఉందంటూ గత కొంత కాలంగా రూమర్స్ వినిపిస్తోన్న సంగతి తెలిసిందే. వారిద్దరు కలిసి దిగిన ఫొటోలు ఎప్పుడైనా కనిపిస్తే సోషల్ మీడియా అంతా కూడా ఈ విషయమై చర్చలు జరుగుతుంటాయి. అయితే తాజాగా రష్మిక తన పెళ్లి విషయమై స్పందించింది. తాజాగా 'కిస్సిక్' సాంగ్‌ను చెన్నై వేదికగా జరిగిన పుష్ప వైల్డ్ ఫైర్ వేడుకలో రిలీజ్ చేశారు. ఆ వేదికపై రష్మిక కూడా సందడి చేశారు. ఈ సందర్భంగానే ఆమె తన పెళ్లి గురించి మాట్లాడింది. "నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన చిత్రం పుష్ప" అని మొదట చెప్పింది రష్మిక. అప్పుడు ఈ వేడుక సందర్భంగా వేదికపై ఉన్న వ్యాఖ్యాతలు రష్మికను పెళ్లి విషయమై కూడా ప్రశ్నించారు. 'ఇండస్ట్రీ చెందిన వ్యక్తిని చేసుకుంటారా? లేదా బయట వ్యక్తినాట అని అడిగారు. "దీనికి సమాధానం అందరికీ తెలుసంటూ" రష్మిక చిరు నవ్వులు చిందించింది. ఆమె ఈ సమాధానం చెబుతూ చిరు నవ్వులు చిందించడం ఆ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





### ఉయిక సంజీవ్‌కు నివాళులర్పించిన

## ఆదివాసీ నాయకులు

**బెజ్జూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో సోమవారం ఆదివాసీ ఉద్యమ నేత ఉయిక సంజీవ్ కి నివాళులు అర్పించి, అతని ఆత్మ శాంతి కలగాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జనరల్ సెక్రటరీ అత్రం భక్కయ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ మరణం ఆదివాసీ ప్రజానీకానికి తీరని లోటు, అతను ఆదివాసీ సమాజానికి 30 సంవత్సరాలు సేవలు అందించారు. నిరంతరం ఆదివాసీ హక్కుల కోసం పోరాడుతూ ఉద్యమాన్ని ఉదృతం చేస్తూ ముందుకు తీసుకెళ్తూ, సమస్యల గురించి అను నిత్యం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ గౌరవ అధ్యక్షులు సిడం సక్కరం, ఆదివాసీ మండల అధ్యక్షులు కోరేత తిరుపతి, బెజ్జూర్ మండల సర్ మెడి కోడిపే శంకర్, ఆదివాసీ కొలవార్ బెజ్జూర్ మండల ఉపాధ్యక్షులు మనేపెల్లి మల్లేష్, ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం కొమురం భీం జిల్లా అధ్యక్షులు మెడి సత్తిస్, తుడుం దెబ్బ కొమురం భీం జిల్లా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పోల్క వెంకటేష్, ఆదివాసీ నాయకులు ఎనుక శంకర్, తొర్రెం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### భోజనం తయారీకి నాణ్యమైన

## సరుకులనే వాడాలి

### విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**నిర్మల్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
విద్యార్థులకు నాణ్యమైన సరుకులతో తయారుచేసిన భోజనాన్ని వడ్డించాలని ,వారి ఆరోగ్యం పట్ల తగు శ్రద్ధ చూపాలని తనిఖీ అధికారి ,ప్రధానోపాధ్యాయుడు మైస అరవింద్ కోరారు. ఆహార భద్రత తనిఖీ లో భాగంగా సోమవారం మామడ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో మైస అరవింద్ పాఠశాలలోని వంటగది, సామాగ్రి, పిల్లల భోజనశాల ,టాయిలెట్లు, క్లాస్ రూములను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి తగు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహార నియమాలతో పాటు పరిశుభ్రత పాటించాలని చెప్పారు. నాణ్యమైన సరుకులను వాడాలని, గడువు తీరిన సరుకులు వాడకూడదని, అలాగే వారి ఆరోగ్యం పట్ల ప్రతినిత్యం శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ క్రమంలో ఆయన విద్యార్థులతో ముచ్చటించి వారికి ఉన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ జ్యోతి, సిఆర్పి నారాయణ విద్యార్థులు, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.



# బొగ్గు గనుల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

**నస్పూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్, మెదక్, సిద్దిపేట ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోల్ బెల్ట్ పరిసర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం ఉదయం 6 గంటలకు ఇందారం క్రాస్ రోడ్ నుండి సుమారు 100 బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. ఆర్కే న్యూటెక్ మైన్ సందర్శించి పట్టభద్రులందరికి ఎమ్మెల్సీ ఓటు పైన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనుల ప్రధాన సమస్యలైనా సింగరేణిలో ఇన్కమ్ టాక్స్ తగ్గించాలని, ఇంటర్నల్ కార్మికుల అర్హతలను బట్టి సూటబుల్ జాబ్ ఇవ్వాలని, సింగరేణిలో నూతన బొగ్గు గనుల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆర్కే న్యూ టెక్ మైన్ లోపలికి దిగి పరిశీలించారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆల్ ఫోర్స్ జోనల్ ఇంచార్జ్ శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రెగల్ల ఉపేందర్, జిల్లా కోశాధికారి కృష్ణారెడ్డి, మైదం రామకృష్ణ ,ఉట్ల సత్యనారాయణ , అంబాల రాజ్ కుమార్, యూత్ నాయకులు శ్రవణ్ ,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ మోటార్లు మంజూరు చేయాలి



**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఎస్సి కార్పొరేషన్ ద్వారా తమకు బోర్లు మంజూరు అయ్యాయని, కానీ మోటార్లు మంజూరు కాలేదని వెంటనే విద్యుత్ మోటార్లు మంజూరు చేసి తమను ఆదుకోవాలని ఇచ్చోడ మండలం తలమద్రి దళిత రైతులు కోరారు. ఈ విషయమై సోమవారం ప్రజావాణికి వచ్చి అధికారులకు తమ సమస్యను విన్నవించారు. గత మూడు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ద్వారా తమకు బోర్లు మంజూరు అయ్యాయన్నారు. అలాగే విద్యుత్ శాఖ నుండి తమకు కరెంట్ కూడా మంజూరు అయిందని తెలిపారు. కానీ మోటార్లు మంజూరు చేయలేదన్నారు. దింతో పంట పండించుకోవడానికి ఇబ్బంది ఉందని రైతులు వాపోయారు. వెంటనే కార్పొరేషన్ ద్వారా తమకు విద్యుత్ మోటార్లు మంజూరు చేయాలని తద్వారా రబీ పంట వేసుకుంటామన్నారు.

# కౌలు రైతులకు న్యాయం చేయాలని వినతి



**భైంసా, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం న్యాయం చేయడం లేదని రైతుల పక్షాన అసెంబ్లీలో తమ గళాన్ని వినిపించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు రైతు స్వరాజ్య వేదిక నాయకులు వినతి పత్రాన్ని అందించారు. సోమవారం తన నివాసంలో కలిసి రైతుల సమస్యలపై మాట్లాడారు. కౌలు రైతులకు ఎల్ఈసి కార్డులతో పాటు, రైతు భరోసా పథకం వర్తించేటట్లు చూడాలన్నారు. రాష్ట్రంలో లక్ష 17వేల కౌలు రైతులు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్యాయం చేస్తుందన్నారు. ఇప్పటివరకు రైతాంగానికి రైతు భరోసా నిథులు అందడం లేదని ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలన్నారు. అదే విధంగా 50 శాతం మంది రైతులకు ఇప్పటికి రుణమాఫీ రావడం లేదని, దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందరికీ రుణమాఫీ అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడుతానని, రైతులకు న్యాయం చేసే వరకు పోరాడుతానన్నారు. కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, రైతులు మాణిక్ రావ్, లస్మన్న, కిస్టు, సతీష్, వెంకటేష్, వివేకానంద తదితరులు ఉన్నారు.

### బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



**బెజ్జూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## ఆదిలాబాద్‌ను వణికిస్తున్న చలి

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో చలి పంజా విసురుతుంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గిపోతుండటంతో ప్రజలు చలిమంటలు కాచుకోక తప్పడం లేదు. రెండు మూడు రోజులుగా జిల్లాలో 19 డిగ్రీలకు దిగువన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అటు పలు ప్రాంతాల్లో పొగ మంచు కమ్ముకోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. చలితీవ్రత కారణంగా వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

# కలెక్టరేట్ ఎదుట డీఎస్సీ పార్టీ నాయకుల ధర్నా

**ఆదిలాబాద్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వాలు మారుతున్న సామాన్య ప్రజల స్థితిగతులు మాత్రం మారడం లేదని ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ అన్నారు. సోమవారం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సామాన్య ప్రజలకు ప్రభుత్వాలు అండగా ఉంటు విద్య, వైద్యం అందించాలని నినాదాలు చేస్తూ బైఠాయించారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్ మహారాజ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అగ్రకులాల పాలనలో అట్టడుగు వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాలు మారడం లేదన్నారు. వారికి విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు కల్పించడంలో విఫమయ్యాయని ఆరోపించారు. ప్రజలకు ఏమి చేయని ప్రభుత్వాలు ఉన్న ఒక్కటే లేకున్న ఒకటేనని అన్నారు. జీవించే హక్కు కల్పించిన రాజ్యాంగం కూడా సామాన్యులకు వసతులు కల్పించాలని చెబుతోందన్నారు.



అందుకే పేదల పక్షన ధర్మసమాజ్ పార్టీ అండగా ఉంటూ ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చీటి వెంకటేష్, బోథ్ మండల అధ్యక్షులు కె గణేష్, అధ్యక్షులు రాజేశ్వర్, బజార్హత్నూర్ అధ్యక్షులు నరేష్, అదిలాబాద్ అర్బన్ అధ్యక్షులు సంతోష్, అరవింద్,ఆయా మండలాల నాయకులు నవీన్, రమేష్, తరుణ్ , సంతోష్, లక్ష్మణ్, సుధాకర్, రాథోడ్ నరేందర్, వినోద్, సాయి, స్వామి ,గంగన్న,ప్రేమ్, ప్రమోద్, ఒమన్న, రవి,గంగాధర్, జగదీష్, హరిప్రసాద్, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

సుద్దగూడా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



**ఉట్నూర్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండలంలోని సుద్దగూడా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాల అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు లోపించకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. వంతెన నిర్మాణ



పనుల వివరాలు అధికారితో మాట్లాడి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పనులు చేపట్టాలన్నారు.

## గోయగాం అటవీ ప్రాంతంలో పులి సంచారం



**వాంకిడి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
మండలంలోని సరిహద్దు గ్రామమైన గోయగాం అటవీ ప్రాంతంలో సోమవారం సాయంత్రం పులి సంచరి స్తూ కనిపించింది. దీంతో అటుగా రోడ్డు పై వెళ్తున్న కొందరు స్థానిక యువకులు తమ సెల్ ఫోన్ ల్లో వీడియోలు తీసి సోషల్ మీడియా పెట్టారు. స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ట్రాకింగ్ చేస్తున్నట్లు సమాచారం. కానీ ఈ విషయాన్ని మీడియాకు చెప్పేందుకు సదరు అధికారులు నిరాకరించారు. మరోవైపు ఆదివారం దాబా అటవీ ప్రాంతంలో పశువుల మంద పై దాడి చేసిన పెద్దపులే సంచారిస్తూ ఈ ప్రాంతంలో వచ్చి ఉండొచ్చని అటవీ శాఖ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## రైతులకు గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచాలి

**బోథ్, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
బోథ్ వ్యవసాయ మార్కెట్‌లో గన్నీ సంచుల కొరత వెంటనే గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఆడే గజేందర్ మార్క్ఫెడ్ డిఎంకు చరవాణిలో సమస్యను వివరించారు. అలాగే రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా సోయా కొనుగోలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి పాక్స్ డైరెక్టర్లు రాజు యాదవ్, ఉమేష్, మాజీ ఎంపీటీసీలు మహేందర్, షేక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ బత్తుల, అజీమ్ , రాజు, మహమ్మద్, అబ్రార్, అబుద్, నారాయణ, పోతన్న, భోజన్న, సాయన్న, అసిఫ్, వంశీ పాల్గొన్నారు.



# మృత్యువుతో పోరాడి ఓడిన విద్యార్థిని శైలజ

- వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మృతి
- 22 రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందిన శైలజ
- శైలజ మృతితో ఆశ్రమ పాఠశాలలో విషాదఛాయలు
- 27న జిల్లాలో విద్యా సంస్థల బందుకు పిలుపు

**వాంకిడి, నవంబర్ 25 (ప్రభాత సమాచారం)**
*కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కు గురై గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజా సోమవారం మృతి చెందింది.. అక్టోబర్ 29న వాంకిడి ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు వీరిలో ముగ్గురి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు వీరిలో ఇద్దరు కోలుకోగా శైలజ పరిస్థితి విచమించడంతో వెంటి లెటర్ పై ఉంచి చికిత్స దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివ రకు మృత్యువాత పడ్డారు అధికారుల నిర్లక్ష్యానికి ఓ విద్యార్థి నిండు ప్రాణం బలైంది. బంగారు భవిష్యత్తు కోసం ఆశ్రమంలో చేరిన విద్యార్థి అర్ధాంతరంగా తనువు చాలింది.*

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై నిమ్స్ చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ(16) ప్రాణాలు విడిచింది. కొన్ని రోజులుగా నిమ్స్‌లో ప్రాణాలతో పోరాడుతున్న ఆమె సోమవారం మృతి చెందింది. కొమురం భీం జిల్లా వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 3న ఫుడ్ పాయిజన్ అయింది. స్కూల్‌లో భోజనం చేసిన విద్యార్థినులు అస్వస్థతగు గురయ్యారు. వీరిలో మహాలక్ష్మి, జ్యోతి, శైలజను హైదరాబాద్ నిమ్స్క తరలించారు. వీరిలో మహాలక్ష్మి, జ్యోతి కోలుకోగా శైలజ ఆరోగ్య పరిస్థితి విషమించింది. ఆమెకు ఉపిరితిత్తుల సమస్యతో పాటు మూత్రపిండాలపై ప్రభావం పడింది. పలుమార్లు వైద్యులు డయాలసిస్ చేశారు. 11 నుంచి శైలజను వెంటిలేటర్ పై చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో శైలజ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

**శైలజ మృతి.. ఆశ్రమ పాఠశాలలో విషాదఛాయలు...**

ఫుడ్ పాయిజన్ తో తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని చౌదరి శైలజ సోమవారం మృతి చెందింది. గత నెల 30న వాంకిడి ఆశ్రమపాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 64 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై హాస్పిటల్ పాలయ్యారు. అందులో శైలజతో పాటు మహాలక్ష్మి, జ్యోతికల పరిస్థితి విషమించడంతో మంచిర్యాల ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స అందించిన ఆరోగ్యం అదుపులోకి రాకపోవడంతో హైదరాబాద్ నిమ్స్ తరలించారు. మహాలక్ష్మి, జ్యోతికల ఆరోగ్యం కుదుట పడి వారిద్దరు డిశ్చార్జ్ కాగా శైలజ మాత్రం గత (25) రోజుల నుంచి మృత్యువుతో పోరాడుతూ సోమవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచింది. శైలజ మృతితో సంగ్రామైన దాబాలో పాటు ఆశ్రమ పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగింది.

శైలజ మృతి ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దిన్ కార్ ఆరోపించారు. దీనికి బాధ్యులైన అధికారులందరి పై వెంటనే హత్యానేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేషియో, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరారు.

**శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు**



వాంకిడి గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థిని శైలజ మృతితో ఆసిఫాబాద్ హైటెన్షన్ మొదలైంది. శైలజ మృతదేహాన్ని హైదరాబాద్ నిమ్స్ నుంచి నేరుగా స్వగ్రామమైన వాంకిడి మండలంలోని దాబా గ్రామానికి భారీ పోలీస్ భద్రతల నడుమ తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు కార్యకర్తలతో వెళ్తున్న ఎమ్మెల్యేను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇంటిలోనే బైఠాయించి పోలిసులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లున్న తనను అరెస్టు చేయడం దారుణమన్నారు. శైలజ మృతి ప్రభుత్వ హత్యాని ఆమె ఆరోపించారు. మృతి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని ఆదుకోవా లని డిమాండ్ చేశారు. శైలజ మృతదేహాంతో ఆశ్రమ పాఠ శాలలోఎదుట ఆందోళన చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో మాలీ సంక్షేమ సంఘంలో పలువురు ముఖ్య నాయకులను వాంకిడి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.. ఎలాంటి అల్లర్లు జరుగకుండా ఆశ్రమ పాఠశాల, సావాతి, మర్కగూడ చౌరస్తా వద్ద భారీ పోలీసులను మోహరించారు.

**27న జిల్లాలో విద్యా సంస్థల బందుకు పిలుపు...**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల9వ విద్యార్థినిని చౌదరి శైలజ (9వ తరగతి) సోమవారం నిమ్స్ హాస్పిటల్ లో మృతి చెందారు. గత నెల అక్టోబర్ 30వ తేదీన హాస్టల్‌లో విషాహారం తిని 25 రోజుల పాటు మృత్యువుతో పోరాడి అసువులు బాసింది. శైలజ మృతికి కారకులైన ఐటిడిఏ విద్య అధికారులను, వార్డులను



సస్పెండ్ , డిస్మిస్ చేయాలని ఎస్ఎఫ్ఐఏ ఐఎస్ఎఫ్డి వైఎఫ్ఎల్ పిడిఎస్ వి.పి.ఎస్ పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈనెల 27న విద్యాసంస్థల బందుకు విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి కలెక్టరేట్ ముట్టడి చేస్తామని పలు విద్యార్థి సంఘాలు నాయకులు ప్రకటించారు.

**శైలజ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : శ్యామ్ రావు..**

వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థిని చౌదరి శైలజ మృత్యువుతో పోరాడి సోమవారం నిమ్స్ ఆస్పత్రిలో మృతి చెందిందని , విద్యార్థిని కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వమే ఆదుకోవాలని మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ,సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ లెండు గురే శ్యామ్ రావు డిమాండ్ చేశారు. మాలి సంక్షేమ సంఘం తరపున నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి విద్యార్థికి సరైన వైద్యం అందించాలని కోరినట్లు తెలిపారు. ఆమెకు సరైన వైద్యం అందించ పోవడం వల్లనే మృతి చెందిందని అన్నారు. దీనికి పూర్తి గా ప్రభుత్వ వైఫల్యమే కారణమని, పాఠశాల అధికారులే పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. విద్యార్థి కుటుంబానికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, 50 లక్షల రూపాయలు ఎస్ గ్రేషియా చెల్లించడంతో పాటు వీరి కుటుంబానికి ప్రభుత్వం ఇల్లు మంజూరు చేయాలన్నారు. మాలి సంక్షేమ సంఘం తరపున ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాడుతామన్నారు.



